మైనార్టీలపై మతోన్మాద దాడులు చేస్తే సహించం...

- కేంద్ర ప్రభుత్వాన్ని 2024లో గద్దె దింపుతాం
- సీపీఐ, సీపీఎం నాయకులు ధ్వజం....

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: మైనార్టీలపై మతోన్మాద దాడులు చేస్తే సహించేదిలేదని సీపీఐ, సిపిఎం నాయకులు బి.శ్రీరామ్మూర్తి, టి.తిరుపతిరావులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్త ప్రచార భేరిలో భాగంగా 14వ రోజు గురువారం నగరంలో ముస్లింలు నివసిస్తున్న జెండాలవీధి, దుంప రెల్లివీధి, గూనపాలెం చెరువుగట్టు, అబ్దుల్ కలామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రచార భేరి నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ తన ఫాసిస్ట్ మతోన్మాద విధానాలు పక్కన పెట్టి దేశాభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలు, క్రిస్టియన్లపై దాడులు పెరిగిపోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాద బిజెపిని తక్షణమే గద్దె దించక పోతే దేశానికి నష్టమని అన్నారు. ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపికి ప్రజలు తరిమికొట్టిన రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ప్రతీ పౌరుడు గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. మైనారిటీలతో కలసి ఉద్యమాలను నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి డోల శంకరరావు, ఏ.సోమశేఖర్, పి.ప్రభావతి, బి.రామారావు, పి.కామినాయుడు, వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పలాసలో : ప్రధాని మంత్రి మోడి ప్రభుత్వాన్ని కేంద్రంలో గద్దె దించేందుకు ప్రతి ఒక్కరు ఉద్యమించాలని సిపిఐ నాయకులు చాపర సుందరలాల్ అన్నారు. ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా గురువారం కంచిలి మండలం బహుడా గ్రామంలో సిపిఐ, సిపిఎం నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా సుందరలాల్ మాట్లాడుతూ మోడి ప్రభుత్వం ప్రజలపై భారం వేస్తుందని, దేశాన్ని కార్పొరేట్లకు అమ్మేసి సంక్షేమ పథకాలను నీరుగారుస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను సహజ వనరులను ఆదానికి కట్టబెట్టి ప్రజాధనాన్ని కూడా వారికే అప్పనంగా దోచుపెడుతూ ప్రజలను మరింత పేదలుగా మార్చుస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు సాలిన

నారాయణస్వామి, మండల కార్యదర్శి జాజిమొగ్గల తరణి, గిరిజన నాయకులు హరిక్రిష్ణలు పాల్గొన్నారు.

జలుమూరు : మోడీ అధికారం చేపట్టిన నాటినుంచి దేశంలో సామాన్యులు బతకలేని పరిస్థితి దాపురించిందని, దేశ సంపద కార్పొరేట్‌లకు కట్టబెట్టి సామాన్యులపై ఆ భారం వేస్తున్న బీజేపీ పాలనను, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాలా పట్టించిన జగన్ రాష్ట్ర భవిష్యత్తు లేకుండా చేశాడని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి 2024లో గద్దెదింపుతామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సనపల నర్సింహులు హెచ్చరించారు. గురువారం ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో జలుమూరు, చల్లపేట గ్రామాల్లో ప్రచార బేరి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ ఇవాళ మనదేశంలో ప్రమాదకరమైన రాజకీయాలు చూస్తున్నామని అన్నారు. భారతదేశంలో ఈరోజు అవునన్నా కాదన్నా అతిపెద్ద దేశంగా మారిందన్నారు. గతంలో చైనా అత్యధిక జనాభాగా ఉండేదని, ఇవాళ నెంబర్‌వన్ స్థానంలో ఏదైనా ఉందంటే అది భారతదేశమే అన్నారు. ఇన్ని కోట్లమంది మైనార్టీలు ఉన్న దేశంలో ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, వేలాది కులాలు, మతాలు, వివిధ భాషలు ఉన్న భారతదేశంలో అందరం కలిసిమెలిసి ఉన్నామంటే ప్రధానమైన రాజ్యాంగం వల్లే అని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏరాజ్యాంగం ప్రసాదించాడో, రాజ్యాంగాన్ని రూపొందించాడో, ఆ లౌక్య రాజ్యాంగం వల్ల ప్రజాస్వామ్యం ఏర్పడడంవల్ల మనందరం కూడా కలిసిమెలిసి ఉన్నామన్నారు. ఇవాల రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే పద్ధతుల్లో ప్రజాస్వామ్యాన్ని పాత్ర వేస్తున్నారన్నారు. లౌకికవాదాన్ని మట్టు పెడుతున్నారన్నారు. నరేంద్ర మోడీ, అమిత్‌షా భారతీయ జనతా పార్టీ స్పష్టంగా అనుసరిస్తున్న విధానం బహిరంగంగా మతోన్మాదం రెచ్చగొడుతున్నారని అన్నారు. మైనార్టీలను బయోందానాలకు గురి చేస్తున్నారని మైనార్టీలకు, హిందువులకు తగాదాలు పెడుతున్నారని మండిపడ్డారు. మనందరం ఐక్యమత్తంగా మతసామరస్యంగా కులాల కుంపట్లు సరైనది కాదని పిలుపునిచ్చారు. కలిసిమెలిసి జీవించాలని దేశాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని తెలిపారు.దేశ సంపదంత కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని అన్నారు. అంబానీని, ఆదానిని మోడీ పెంచి పోషిస్తున్నాడని అన్నారు. ఇలాంటి తరుణంలో దేశాన్ని రక్షించుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ఇలాంటి సమయంలో దేశాన్ని కాపాడుకునేందుకు మోడీకు హటావో దేశ్‌కి

బచావో అనే కార్యక్రమాన్ని సిపిఐ, సీపీఎం ఇతర కమ్యూనిస్టు పార్టీలను కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమాన్ని ముందుకు తీసుకెళన్నామని తెలిపారు. రాష్ట్రానికి సంబంధించి జగన్మోహన్‌రెడ్డి పీకిందేంటని అన్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలు చైర్మన్లు అంతా మీరే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, సిపిఐ సమితి సభ్యులు లక్కోజి శ్రీనివాసరావు, నిమ్మాడ కృష్ణమూర్తి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెలమల ఆదినారాయణ, జలుమూరు సిపిఐ మండల కార్యదర్శి వాన పాపారావు, సిపిఐ పార్టీ నాయకులు సీహెచ్ లవదు, భాస్కరరావు, లక్ష్మి, కర్ణ వీరుడు, రాము, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకం : కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: భగీరథ మహర్షి పట్టుదలతో దివినుండి భువికి లోక కల్యాణం కోసం గంగను తెచ్చిన మహానుభావుడని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ కొనియాడారు. గురువారం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథ మహర్షి ఎంతో పట్టుదల కలిగిన వ్యక్తి అని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా దివి నుండి భువికి గంగను లోక కల్యాణం కోసం తెచ్చిన మహాను భావుడన్నారు. ఆయన పట్టుదలకు మారు పేరని, అందుకే ఆయన అపర భగీరథుడుగా పేరొందారన్నారు. మరుగున పడిన చరిత్రకారుల జీవితాలను, మహనీయుల గొప్పతనాన్ని వెలికితీసి వారి ఆదర్శ భావాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారికంగా ఇలాంటి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిసి సంక్షేమ శాఖ సలహాదారు మూల నారాయణరావు మాట్లాడుతూ భగీరదుడు గట్టి పట్టుదల కలిగిన వ్యక్తే భగీరథు అని కొనియాడారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పట్టుదలను వదలలేదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఇ. అనూరాధ, బిసి కార్పొరేషన్ ఇడి ఆర్. గడ్డెమ్మ, బిసి సంక్షేమ శాఖ జాతీయ కార్యదర్శి డా. బి. దేవభూషణరావు, ఉప్పర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట రామారావు, ఆనలుగురు స్వచ్ఛంద సంస్థ నుండి యు. విజయ లక్ష్మి, బిసి సంక్షేమ శాఖ సలహాదారులు మూల నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం బిఆర్‌సిపురం పంచాయతీ జీడిపుట్టుగ, జెపీకొత్తూరు గ్రామాల్లో గురువారం గడపగడపకు మన మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలన వ్యత్యాసాలు వివరించారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకుని అక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, సర్పంచ్ ప్రతినిధి బుద్దాన శ్రీకృష్ణ, హైమావతి, రమేష్, తామాడ మోహన్, కోట్ని శ్రీను, బీన ఢిల్లీరావు, ఎంపిడిఓ బెందాళం వెంకటరమణ, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల వైస్ ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైసీపీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

'కాకినాడ ఆదిత్య'లో సైన్స్ పరిశోధనల ప్రాముఖ్యతపై సదస్సు-ఎస్-20

విశాలాంధ్ర-శ్రీకాకుళం: స్థానిక కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల లో సైన్స్ మరియు దాని ఆవశ్యకత మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా గీతం యునివర్సిటి ప్రొఫెసర్, బాబా అటమిక్ రీసెర్చ్ సెంటర్ మెంబర్ డా. ఎం. హరిమిశ్రా మరియు ఎన్విరాన్ మెంటల్ సైన్స్ ప్రొఫెసర్ డా. కిరణ్మయి లు హాజరయ్యారు. ఎస్-20 పేరున సైన్స్ మరియు సైన్స్ పరిశోధన అంశాలపై జరిగిన ఈ సదస్సుకు కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు సుమారు 250 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్.వి. వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత పరిశోధన పరిస్థితులలో బేసిక్ సైన్స్ ప్రాముఖ్యతను పేర్కొన్నదని మరియు అయా సబ్జెక్టు పరిశోధనలపై ప్రపంచమంతా ఎదురు చూస్తున్నదనీ తెలిపారు. విద్యార్థులు సైన్స్ పై ఆసక్తి ని పెంపొందించుకుని పరిశోధనలపై దృష్టి సారించాలని కొత్త కొత్త ఆవిష్కరణ లు చేయాలని తెలిపారు. డా.ఎం.హరిమిశ్రా మాట్లాడుతూ మనవాళికి సైన్స్ ఎంతగానో ఉపయోగపడు తుందని ఇటీవల జరిగిన కరోనా వంటి పెను విపత్తుల నుంచి సైన్స్ రక్షించిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ భౌతిక అంశాలపై అవగాహన పెంపొందించుకుని వాటిపై పరిశోధనలు చేసిన యెడల అత్యున్నత భవిష్యత్ లబిస్తున్నదని తెలిపారు. ప్రొఫెసర్ డా. కిరణ్మయి మాట్లాడుతూ ప్రకృతి లో వివిధ అంశాల ద్వారా ఎన్నో ఆవిష్కరణలు జరిగాయని విద్యార్థులు ప్రకృతి నుంచి ఎన్నో విషయాలను నేర్చుకోవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణం పట్ల భాధ్యత కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో సైన్స్ ప్రయోగాల వాటి వివరణలు అందించారు.

మహిళల అభ్యున్నతికి వైసీపీ కృషి

పలాస మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు

విశాలాంధ్ర-పలాస : మహిళల అభ్యున్నతికి సాధికారతకు వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. గురువారం పలాస మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో మెప్మా అధికారులు, ఆర్పీలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని, వారి సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెట్టి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదుకుంటున్నారని అన్నారు. ఆయన రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మహిళలందరిపై ఉందన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా అధికారి భాస్కరరావులతో పాటు ఆర్‌పిలు పాల్గొన్నారు.

జాతీయ సాహిత్య పురస్కారానికి పార్నంది సోదరులు

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటికి చెందిన ప్రముఖ కవులు, ఉపాధ్యాయులు, పార్నంది ఛాయాదేవి హిందూధార్మిక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు పార్నంది సోదరులైన పార్నంది భగవతి లక్ష్మీ కృష్ణప్రసాద్, పార్నంది భగవతి కృష్ణ శర్మ హైదరాబాదుకు చెందిన తెలుగు వెలుగు సాహిత్య అకాడమీ, ఎస్వీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ఈనెల 30 తేదీన హైదరాబాదు రవీంద్రభారతిలో నిర్వహించే సభలో వీరిద్దరికి జాతీయ సాహిత్య పురస్కారంతో పాటు, బిరుదును వండర్ వరల్డ్ రికార్డ్స్ ధ్రువపత్రాల ప్రధానం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. కవిటి మండలం నుండి ప్రసాద్,శర్మ సోదరులు ఎంపికపట్ల శ్రీకాకుళం జడ్పీ చైర్ పర్సన్ పిరియ విజయ సాయిరాజ్, ఇచ్ఛాపురం శాసనసభ సభ్యులు బెందాళం అశోక్ బాబు, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు,ఉషోదయ యువజన సంఘం అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్, ఉన్నతి డాన్స్ అకాడమీ సభ్యులు, ఛాయాదేవి హిందూ ధార్మిక సంస్థ సభ్యులు, పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి

- నియోజకవర్గ జనసేన నాయకులు లోల్ల రాజేష్

విశాలాంధ్ర-కవిటి : ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఇచ్ఛాపురం నియోజక వర్గం జనసేన నాయకులు లోల్ల రాజేష్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని కళింగపట్నం గ్రామంలో రాధాకృష్ణ ఆలయం ప్రతిష్ఠ కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లోల్ల రాజేష్ పాల్గొని తనవంతు సహాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,జనసేన నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు రాకుండా చూడండి

సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది ఉండకపోవడంలా వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఇకపై భవిష్యత్తులో అలాంటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోకూడదని చాపర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి ఆదేశించారు. మండలంలోని టెక్కలి డివిజన్ సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ఈసందర్భంగా ఆయన ముందుగా కుద్దబ, చాపర గ్రామాల్లోని పర్యటించారు. అనంతరం నిర్మాణం జరుగు తున్న నూతన తహశీల్దారు కార్యాలయాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్శనలో ఆయనతో పాటు రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

ఓనిగడ్డ ద్వారా సాగునీటి విస్తరణ పెంచాలి

- నీటి ప్రవాహానికి అడ్డంగా నిలిచే జంగిల్స్‌ను తొలగించాలి
- ఓని గడ్డను సందర్శించిన వైసీపీ నేత తమ్మినేని చిరంజీవి నాగ్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి/బూర్జ: ఆమదాలవలస నియోజకవర్గం, బూర్జ మండలంలో 17 గ్రామాలకు సాగునీటి ప్రయోజనం చేకూర్చే ఉద్దేశ్యంతో 1957వ సంవత్సరంలో నిర్మించిన ఓని గడ్డ కెనాల్ ద్వారా రానున్న ఖరీఫ్ సీజన్‌కి సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ పొన్నాడ సుధాకర్ ను, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్ కోరారు. ఓనిగడ్డలో నీటి నిల్వల కెపాసిటీ కంటే, క్రమేపీ తగ్గుముఖం పట్టడం విషయంలో సాంకేతికపరమైన కారణాలను అన్వేషించాలని, దీని ఆధునీకరణ పనులకు ఇప్పటికే స్థానిక శాసనసభ్యుని హోదాలో సభాపతి తమ్మినేని సీతారాం.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారన్నారు. ఆధునికరణ పనులు కోసం 12.50 కోట్లు అవసరం అవుతాయని అధికారులు గతంలో వేసిన అంచనాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారన్నారు. గురువారం ఓనిగడ్డను ఇరిగేషన్ ఎస్ ఈ సుధాకర్‌తో కలిసి ఆయన సందర్శించారు. గత కొంతకాలంగా సరైన ఆలనాపాలనా లేక కాలువ ద్వారా నీటి ప్రవాహానికి అవరోధాలు ఏర్పడ్డాయన్నారు. సుమారు 22 కిలోమీటర్ల వరకు జంగిల్ ఏర్పడి, కాలువ మునుపటి వైభవాన్ని కోల్పోయిందన్నారు. దీంతో 17 గ్రామాల రైతాంగానికి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయన్నారు. తాత్కాలిక పనులకు అవసరమయ్యే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎస్ఈని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నెన నాగేశ్వరరావు, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర బెట్ సోర్సింగ్ డైరెక్టర్ కండాపు గోవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసీల్దార్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం కేంద్రంలో నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక శాసన సభ్యురాలు వారి క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే రెడ్డి శాంతి గృహనిర్మాణ శాఖ అధికారులు, పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల తహశీల్దారులతో సమావేశం నిర్వహించి ఇళ్ల నిర్మాణం గూర్చి పలు అంశాలను చర్చించారు. నియోజక వర్గ పరిధిలో మంజూరైన పిఎంఎవై అండ్ నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా మంజూరైన గృహ నిర్మాణాలు చేపట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల తహశీల్దార్లు హౌసింగ్ డీ.ఈ.ఈ వి.నర్సింగ రావుఐదు మండలాల అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

మట్టి తరలించే వాహనాలను సీజ్ చేయండి : ఎమ్మార్వోకు కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర-ఆమదాలవలస : చెరువులలో మట్టి, గ్రావెల్, కొండమట్టిలను అనుమతి లేకుండా తరలిస్తున్న వాహనాల ను, మట్టిని ఎత్తే జెసిబిలను సీజ్ చేసి కేసు నమోదు చేయించాలని ఎమ్మార్వో గణపతి రావుకు కలెక్టర్ శ్రీ కేస్ లాఠకర్ ఆదేశించారు. గురువారం ఆమదాలవలసలో ఐసిడిఎస్ కార్యాలయం తో పాటు అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భం గా ఇటీవల పత్రికలలో వచ్చిన రెచ్చిపోతున్న మట్టిమాఫియా కథనాలపై కలెక్టర్ స్పందించి వెంటనే వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. చెరువులు తవ్వకాలు చేస్తున్న వారిపై ప్రాథమిక చర్యలు తీసుకోవలసిన రెవెన్యూ అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని నిలదీశారు. అనుమతులు ఉన్నాయా లేవా అని పరిశీలించి వెంటనే వాటిని అదుపులోకి తీసుకోవాలన్నారు. ఎర్రయ్య చెరువులో మట్టి తవ్వి న వాహ నాల్ని నంబర్లతో సహా గుర్తించి సీజ్ చేయాలని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఆ సమ యంలో తాసిల్దార్ సెలవులో ఉన్నానని చెప్పేందుకు ప్రయత్నిస్తుండగా మిగిలిన సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు. మున్సిపల్, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది పట్టుకొని వాహనాలను ఎందుకు విడిచి పెట్టారన్నదానిపై ఆరా తీసి నివేదిక ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని విధులు నిర్వహణలో అలసత్వం వహించరాదని తెలిపారు. వాహనాలను సీజ్ చేసే పనిలో అధికారులు ఉన్నారు.

వినాయక ఆలయం వద్ద మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నగరంలోని ఆదాయపు పన్నుశాఖ కార్యాలయం ఎదుట ఉన్న శ్రీ విజయ గణపతి ఆలయం వద్ద భక్తులకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఆలయ ట్రస్టీ వీనస్ హరి పర్యవేక్షణలో సీనియర్ జర్నలిస్ట్ అల్లు యుగంధర్, వ్యాపారవేత్త నారాయణ శెట్టి అప్పారావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 60 రోజుల పాటు ఈ పంపిణీ కార్యక్రమం కొనసాగు తుందని ఆలయ ట్రస్టీ వీనస్ హరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, శ్రీకాకుళం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోషియేషన్ అధ్యక్షుడు ఎస్.జోగి నాయుడు, ఆలయ అర్చకులు శ్రీధర్ శర్మ, పెంటా నగేష్ శర్మ, మీడియా ప్రతినిధులు బహుదూర్ భాషా, తంగి హేమసుందరరాజు, గోపీ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు సమన్వయంతో పనిచేయాలి

- బాల్య వివాహాలను అరికట్టాలి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల రక్షణ, హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కేసలి అప్పారావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: బాలల రక్షణ,హక్కులను పరిరక్షించడం అందరి బాధ్యతని, సమాజంలో అందరిలాగే చిన్నారులకు కొన్ని హక్కులు ఉంటాయి కాబట్టి అన్ని విభాగాల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలలు రక్షణ, హక్కులు కమిషన్ చైర్ పర్సన్ డా. కేసలి అప్పారావు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలలు రక్షణ, హక్కులు కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు ముఖ్య అతిథిగా పోలీసు కార్యాలయం సమావేశ మందిరంలో బాలలు రక్షణ ,హక్కులు పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బాల్య వివాహాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించి వారి తల్లిదండ్రులకు చట్టాలు గురించి అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాలు అరికట్టాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక పర్యవేక్షణలో పోలీసులు పనితీరు రాష్ట్రంలోని మొదటి స్థానంలో ఉండటం సంతృప్తికరమని ఆయన తెలిపారు. ముఖ్యంగా మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఈ ఏడాదిలో సుమారు 6230 విద్యార్థులకు బాలల హక్కులు, ముఖ్యమైన చట్టాలుపై అవగాహన కల్పించారు అని పేర్కొన్నారు. రిస్క్యూ ఆపరేషన్‌లో పట్టుబడిన బాల,బాలికలను వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేయాలన్నారు. అలా పట్టుబడిన బాలలు సమాచారాన్ని సీ.డబ్ల్యు.సి వారికి తెలిపి,వారి సమక్షంలో రక్షిత వసతి గృహనికి లేదా తల్లి దండ్రులుకు అప్పగించాలని తెలిపారు. ప్రతీ రక్షిత వసతి గృహలకు నిర్వాహకులుచే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయంచి,వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించా లనిన్నారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించి నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు వసతిగృహ నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించి వారు బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని కోరారు. అదనపు ఎస్పీ టిపి విఠ లేశ్వర్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ప్రతిష్టాత్మకంగా జిల్లాలో ప్రవేశపెట్టిన చిన్నారికి చేదోడు కార్యక్రమం జిల్లాలో సత్ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలలు రక్షణ మరియు హక్కులు కమిషన్ సభ్యులు గొండు సీతారామ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా మానవ అక్రమ రవాణా నిరోధ విభాగం (ఎహెచ్‌టీయు) సమర్థవంతంగా పనిచేస్తుంది అని మానవ అక్రమ అరికటట్లో శ్రీకాకుళం ప్రథమ స్థానంగా ఉందని సంతృప్తిని వ్యక్తపరిచారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పసన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ గత జనవరి నుంచి ఏప్రిల్ నెల వరకు బాలకార్మికలు, మిస్సింగ్,బాల్య వివాహాలు తదితర అంశాలపై 93 కేసులు నమోదు చేసుమన్నారు. అనంతరం బాలల హక్కుల పరిరక్షణ కొరకు చైల్డ్ లైన్ విభాగం వారు ప్రత్యేకంగా ప్రచురించిన గోడపత్రికను ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ కె.వి రమణ, డీఎస్పీ ఎస్.వాసుదేవ్,డా.కృష్ణ మోహన్,సిఐ బి. ప్రసాద్ రావు,వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, ప్రభుతతేవ్వర సంస్థల ప్రతినిధులు, నిర్వాహకులు,ఎన్జీవోల ప్రతినిధులు, ప్రతి పోలీసు స్టేషన్ చైల్డ్ వెల్ఫేర్ పోలీసు అధికారులు, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సిబ్బంది, కమిషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో రాణించిన విద్యార్థులు

శ్రీఆదిత్య ప్రభంజనం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఏపీ ఇంటర్ ఫలితాల్లో నగరంలోని శ్రీ ఆదిత్య విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గురువారం కళాశాల సిబ్బంది అభినందించారు. ఈసందర్భంగా కళాశాల సెక్రటరీ దీపక్ రెడ్డి, ప్రిన్సిపల్ డిల్లేశ్వర రావులు మాట్లాడుతూ ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో ఎంపీసీలో 470 మార్కులకు గాను 464 మార్కులతో పి. శరణ్య, బి.స్వర్ణశ్రీలు అత్యధిక మార్కులు సాధించారని తెలిపారు. 463 మార్కులతో బి. కీర్తి, 462 తో పి. ప్రవీణ్ కుమార్, 461తో చింతాడ దివ్యశ్రీ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. బైపీసీ లో 440 మార్కులకుగాను 425 మార్కులతో అంపోలు దీవెన, 424 పి.వరం, 423తో ఎం.జ్యోత్స్న, 413తో జీ.మాలతి, ఏ. దీక్షిత దత్తలు ఉత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో 1000కి గాను 978 మార్కులతో కె.శ్రీవైష్ణవి, బైపీసీలో 972 మార్కులతో బిర్లంగి చాందినీలు మంచి ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందించటంకి మా కళాశాల సిబ్బంది ఎప్పుడు ముందు ఉంటారని ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బోధించటం వలన ఈ ఫలితాలు సాధించే విధంగా కృషి చేసిన అధ్యాపక సిబ్బందికి అభినందించారు. విద్యార్థులను, వారి తల్లదండ్రులకు అభినందించారు.

సంతబొమ్మాళిలో : ఇంటర్‌మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రాణించారు. ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో, ఎంపీసీ గ్రూపు నుంచి ఎస్ కార్తీక్ కు 440

మార్కులు రాగా, బైపీసీ గ్రూపు నుంచి కే.రాజేశ్వరికి 406 మార్కులు సంపాదించారు. సిఈసీ గ్రూపు నుంచి ఈ.కనిష్మా 406, హెచ్ఈసీ నుంచి జి. లక్ష్మి 391 మార్కులు సాధించి సత్తా చాటాలు. అలాగే ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ నుంచి పి.జ్యోతి 955, కే లక్ష్మి 944 మార్కులు సాధించగా, బైపీసీ నుంచి బి.లత 951, ఏ సుచిత్ర 915 మార్కులు సాధించారు. సిఈసి నుంచి ఎం కళ్యాణి 873, హెచ్ఈసీ నుంచి బీ లీలారాణి 800 మార్కులు సాధించారు. వీరందరూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు కావటం గమనార్హం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

కవిటిలో : మండల కేంద్రంలోని స్థానిక ఎస్విజే జూనియర్ కళాశాల గురువారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎస్ వి జె జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు కనబరిచారు. 2022-23 విద్యా సంవత్సరంలో ప్రకటించిన ఫలితాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎల్.అనిత 947 (బైపిసి) జె. సింధూజ 944 (బైపిసి) ప్రథమ సంవత్సర విద్యార్థి

టి.కావ్య(ఎంపీసీ) 407,డి.ప్రభ (ఎంపీసీ)404 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచారని కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ మేరకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎస్విజే విద్యాసంస్థల కరస్పాండెంట్ టివివి ప్రసాద్ (కింగ్), అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రభంజనం

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పలాస/మందస: మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో తమ ప్రతిభను కనబర్చారు. బుధవారం రాత్రి రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణ విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో పలాస, మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. పలాస విద్యార్థి మొనియా జుదిష్టి ఎంపిసిలో 962, వజ్జ వెన్నెల బైపీసీలో 945, ఇప్పిలి చామంతి హెచ్ఇసిలో 925 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్ తెలిపారు. అలాగే మందస విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జనరల్ విభాగంలో 81శాతం, వృత్తివిద్యా విభాగంలో 92శాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు తెలిపారు. ఎంపిసిలో జి.అనిత 966, టి.త్రివేణి 932, బైపీసీలో కేశ్వరి పండా 904, సోనాలి పండా 901, సిఇసిలో నర్సింగ్ 911, హెచ్ఇసిలో చింతామణి గౌడ్ 906 మార్కులు సాధించారు. అంతే కాకుండా కళాశాలలో జువాలజీ

ప్రథమ, ద్వితీయ సంవత్సర సబ్జెట్‌లో 100శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులకు కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ శరత్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నాడు నేడు పథకంలో 66 లక్షల రూపాయలతో కళాశాల ఆధునీకరణ పనులతో పాటు వచ్చే విద్యాసంవత్సరం నుంచి డిజిటల్ తరగతి గదిలో బోధన ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎల్.సోమేశ్వరరావు, డి.ప్రవీణ్‌కుమార్, ఎస్.నరేష్‌కుమార్‌లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

కాశీబుగ్గలో : సూర్యతేజ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. బైపీసీలో 987 మార్కులు సాధించిన ఆకుల శరణ్య జిల్లాలో టాపర్‌గా నిలిచారని, అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసిలో 463 మార్కులు సాధించిన బమ్మిడి దేవకి పట్టణ టాపర్‌గా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ దానేటి పద్మజీ కామేశ్వరరావు తెలిపారు.

కళ్యాణి జూనియర్ కాలేజ్...

కవిటిలో : శ్రీకళ్యాణీ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సన్ రైజ్ గ్రూప్ ఆధ్వర్యంలో నడుపుతున్న శ్రీ కళ్యాణి జూనియర్ కళాశాల విద్యార్థులు 2022-23 విద్యా సంవత్సరంలో ప్రకటించిన ఫలితాలలో ఇచ్ఛాపురం నియోజక వర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపులో చెందిన తిమ్మ కీర్తి (462/470) మార్కులతో నియోజక వర్గ స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. చిన్నకర్రివానిపాలెంకు చెందిన ఆవాల నీలవేణి

బైపీసీ గ్రూప్ లో (419/440) మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూప్ లో కవిటికి చెందిన గుడియా కౌశిక్ (978/1000) మార్కులు, బైపిసి గ్రూప్‌లో పెద్దకర్రివానిపాలెంకు చెందిన కర్రి జ్యోతిశ్రీ (963/1000) మార్కులతో కవిటి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రథమ సంవత్సరంలో 400 మార్కులు దాటి 19 మంది, ద్వితీయ సంవత్సరంలో 900 దాటి 12 మంది మార్కులు సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ మేరకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ కళ్యాణి గ్రూప్ చైర్మన్ లోల్ల రాజేష్,అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

కేజీబీవీ ఇంటర్ ప్రతిభ

హిరమండలంలో : కేజీబీవీ హిరమండలం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోని ఇంటర్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. బుధవారం సాయింత్రం వెలువడిన ఫలితాల్లో ద్వితీయ సంత్సరం బైపీసీ విద్యార్థిని ఎం గాయత్రి 944 మార్కులు సాధించారు. ప్రథమ సంత్సరము బైపీసీ విద్యార్థిని ఈగల శిరీష 380 మార్కులు సాధించారని ఎస్ ఓ ఎస్ కృష్ణ వేణి తెలిపారు. ఇక్కడ ఒక్క బైపీసీ కోర్స్ మాత్రమే ఉందని మొదటి సంత్సరం 29 మంది విద్యార్థుని లు పరిక్షలకు హాజరు కాగా 13 మంది పాస్ అయ్యారని, ద్వితీయ సంత్సరం 29 మంది హాజరు కాగా 23 మంది పాస్ అయ్యారని కృష్ణవేణి ఎస్ఓ తెలిపారు.

శ్రీరామ కళాశాల... బుధవారం రాత్రి విడుదల అయిన ఇంటర్ ఫలితాల్లో హిరమండలం పెద్ద కోరాడ లోని శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల లో ఉన్న శ్రీ రామా జూనియర్ కళాశాల విద్యార్థినిలు సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ్ సంత్సరం ఎంపీసీ విభాగంలో జి కుశలేశ్వరి 982 మార్కులు, ఏ పూజిత 972, కె తనూజా 956, డి కీర్తక 951. మార్కులు సాధించారు. బైపీసీ విభాగం లో మంత్యాల సాంబ వర్షిణి 935, మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంత్సరం ఎంపీసీలో రోహిణి 404 మార్కులు, మొదటి సంత్సరం బైపీసీ లో గౌతు

జాస్మిత 383 మార్కులు మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారని కరస్పాండెంట్ రెడ్డి గోపాల్ రావు, ప్రిన్సిపాల్ ఎల్ యుగంధర్, ఏవో జి సురేష్ తెలిపారు.

ప్రభుత్వ ఆదర్శ కళాశాల...

పాతపట్నంలో : ప్రభుత్వ ఆదర్శ జూనియర్ కళాశాలలో బుధవారం వచ్చిన ఇంటర్మిడియట్ ఫలితాలలో ప్రయివేటు కళాశాలలకు ధీటుగా విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ పరీక్షలకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 76 మంది హాజరు కాగా 50 మంది విద్యార్థులు పాస్ అయి 66శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 82 మంది హాజరు కాగా 32 మంది ఉత్తీర్ణత 39శాతం ఉత్తీర్ణత సాదించారు. ఇదిలా ఉండగా కొంత మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన వారిలో బైపీసి ద్వితీయ సంవత్సరం విభాగంలో బి. గౌతమి 953/1000, టి.దివ్య 937/1000,కె. కోమలత 916/1000 సాధించగా బైపిసి ప్రథమ సంవత్సరం... విభాగంలో ఎ. సంధ్యారాణి 410/500, కె. దివ్య 370/500,బి. శిరీష 358 /500 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపీసి విభాగంలో..టి. తిరుపతి 894/1000, శిరీష 867/1000 మార్కులు సాధించగా మొదటి సంవత్సరం ఎంపీసి విభాగంలో రమ్య 408/500, రాకేష్ 399/500 మార్కులు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం సిఈసి విభాగంలో జె.దీపిక 802 /1000, ఎస్ మమత 801/1000 మార్కులు సాధించగా, మొదటి సంవత్సరం సిఈసి విభాగంలో..ఎస్ స్ఫూర్తి 330/500, ఎన్.కుసుమ 293/500 మార్కులు సాధించారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, చైర్మన్ అభినందనలు తెలిపారు.

ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

అయ్యార్ల జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దిల

విశాలాంధ్ర-పలాస: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల రాయితీలను తొలగించడం దారుణమని అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం (అయ్యార్ల) జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దిల మల్లేశ్వరరావు అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని మండలాల కేంద్రాల్లో నిరసన తెలియజేయాలని, అయ్యార్ల పిలుపులో భాగంగా గురువారం పలాస ఎంపిడివో కార్యాలయం వద్ద ఉపాధి హామీ కూలీలు నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది మంది పేద బడుగు వర్గాల ప్రజలు ఆధారపడి జీవిస్తున్నట్లు ఉపాధి హామీ పథకం పనులపై కేంద్ర ప్రభుత్వం కక్షకడుతుందని, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలను ఎండ గట్టాలని అన్నారు. ఉపాధి హామీ పథకం బలోపేతం చేయాలని, ప్రతి కుటుంబానికి ఒక ఇంటి స్థలం ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, దానికి పట్టా ఇవ్వాలని అన్నారు. నైపుణ్య లేని పనికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 600 రూపాయలు కనీస వేతనం చెల్లించాలన్నారు. ఆకలితో అలమటిస్తున్న ప్రపంచ దేశాల్లో మన దేశ జాబితా 2022 లెక్కల ప్రకారం 107వ స్థానానికి దిగజార్చిన కేంద్ర ప్రభుత్వాన్ని ఎండ కట్టాలన్నారు. ప్రధాన మంత్రి యోజన పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని 5 లక్షల రూపాయలకు పెంచాలని, కరోనా సమయంలో పేద వర్గాలు బకాయి పడ్డ విద్యుత్ బిల్లులను రద్దు చేయాలని, ఆహార సరుకులు, మందులు వైద్యానికి అవుతున్న ధరలను అదుపు చేయాలని, వైద్య, ఆరోగ్యం ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పాల్గొన్న ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు, రైతులు ప్రజాస్వామిక వాదులు ప్రజాసంఘాల నాయకులకు ధన్యవాధాలు తెలియజేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను పలాస ఎంపిడివో రమేష్‌నాయుడుకు అందజేశారు. సమావేశంలో సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దిల రామారావు, తామాడ సన్యాసిరావు, పట్టణ కార్యదర్శి పిన్నింటి నాగేశ్వరరావు, దున్న శ్రీనివాస, పోతనపల్లి కామేశ్వరరావు, అప్పారావు, దుశ్యంత్, అప్పయ్య, పాపయ్య, రామక్రిష్ణ, యుగంధర్, కె.ఈశ్వరి, పి.సుందరమ్మలతో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

సమన్వయంతో సేవలు అందించాలి

విశాలాంధ్ర-పోలాకి : ప్రజలకు సేవ చేసే అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిగి ఉండాలని నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. గురువారం పోలాకి మండల పరిషత్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఈ మేరకు జరిగిన కార్యక్రమంలో అధికారులు గ్రామస్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధులుకు ప్రజలకు అందించే సేవలు పట్ల పూర్తి సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ మేరకు గ్రామ స్థాయిలో ప్రజల అవసరాల మేరకు నిర్మించిన భవనాలకు సక్రంగా బిల్లులు చెల్లించడం లేదని అలాగే ఉపాధి సిబ్బంది జరిగే పనులు పట్ల పర్యవేక్షణ లేకపోవడం సభలో అధికారులను నిలదీశారు. మండల పరిషత్ ముఖ్య సలహాదారులు ముద్దాడ బైరగినాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షురాలు ముద్దాడ దమయంతి డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు పరిషత్తు ఉపాధ్యక్షులు కోట అప్పారావు తాతారావు పరిషత్ అధికారి ఎం.ఈశ్వరరావు తహసిల్దార్ శ్రీరాములు పలువురు ఎంపీటీసీలు సర్పంచులు పలువురు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేద్దాం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-మెళియపుట్టి: పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రతి ఒక్కరం సమిష్టిగా వ్యవహరించి కృషి చేద్దామని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పశుసంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని మెళియాపుట్టి మండలం, పెద్దలక్ష్మీపురం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూగజీవాల పెంపకం పై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, అలాగే పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయడంతో వల్ల అదనం ఆదాయం సమకూరడంతో పాటు పౌష్టికాహారం సమకూర్తుందన్నారు. అలాగే మన సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించే వారమవుతామని తద్వారా భవిష్యత్ తరాల వారు మనకి ఆదర్శంగా తీసుకోవా లన్నారు. మూగజీవాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, సిబ్బంది తదితరులున్నారు.

అధిక ధరలతో ఇదేం ఖర్మ మనకి : మండల టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : కోటబొమ్మాళి: రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వస్తువులపై అధిక ధరలు పెరిగాయని, అధికధరలతో, ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అంటూ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ అన్నారు. మండలంలోగల కొత్తపేట పంచాయతీలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇదేమి- ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రతి ఇంటి వద్ద టీడిపి నాయకులకు అపూర్వ స్వాగతం పలికారు. ప్రజల సమస్యలను క్రూడీకరించారు. సేకరించిన సమస్యలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకుంటూ అధికారులకు తెలియజేస్తామని వారు స్పందించకపోతే పోరాటాలు చేస్తామన్నారు. రైతులకు రాయితీతో, 13 శ్రీ విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు పూర్తిగా ఆపివేశారన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రానికి పట్టిన వైసీపీ కర్మను ఓటు అనే ఆయుధంతో తొలగించాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, టీడీపీ నాయకులు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరా గౌండు లక్ష్మణరావు, నంబాళ శ్రీ శ్రీనివాసరావు, మక్క లక్ష్మణరావు, పట్నాయక్ శ్రీను, బాబురావు, తంగుడు సునీల్, హనుమంతు అప్పలరాజు, సాసుమంతు అనందరావు, పల్లి రాంబాబు, బెండి అన్నపూర్ణమ్మ, వాన లక్ష్మి, కింజరాపు యువసేన, కోట సంతోషకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల నిధులను సక్రమంగా వినియోగించాలి

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు మంజూరు చేస్తున్న నిధులను సక్రమంగా వినియోగించాలని నాడు నేడు పనుల్లో భాగంగా పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దాలని పలాస ఎంఇవో సి. హెచ్.శ్రీనివాసరావు అన్నారు. పలాస ఎంపిడివో కార్యాలయంలో గురువారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో నిధులు వినియోగం, సామాజిక తనిఖీ, పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు పూర్తి అయిన పాఠశాలలకు మరల నిధులు ఆయా పాఠశాలల ఖాతాలకు జమ అయ్యాయని, వాటిని వెనుకకు ఇవ్వాలని అందులో భాగంగానే మండలంలో సుమారు 37 లక్షల నిధులను పాఠశాలల నుంచి తీసుకోవడం జరిగిందన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం నిధులు కావాలంటే ప్రతి పాఠశాలకు సుమారు 2 లక్షల వరకు ఇచ్చే అధికారం ఉందని, మరల ఆ పాఠశాలకు నిధులు మంజూరు చేసిన వెంటనే ఆ నిధులను మండల కేంద్రానికి ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. పిల్లలకు వేసవి సెలవుల్లో ప్రత్యేకమైన హెూమ్‌వర్కులు కార్యచరణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రీసెర్చ్ పెర్లసన్ చలపతిరావులు పాల్గొన్నారు.

టి.బి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేత

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం కేంద్రంలో పాతపట్నం సి హెచ్ లో గురువారం డాక్టర్ జి.అనిత ఆధ్వర్యంలో టిబి వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని టిబి అంటువ్యాధి అని ఆమె తెలియజేశారు. అలాగే టిబి వ్యాధిగ్రస్తులు ఒక క్లాత్ మూసుకొవాలని తుమ్మటం, దగ్గటం చెయ్యాలని ఆమె తెలియజేశారు. పాతపట్నం సిహెచ్‌సిలో 80 మందికి న్యూట్రిషన్ ఫుడ్ డిస్ట్రిబ్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి అనిత, అమ్మి నాయుడు, సునిత, టి బి సూపర్వైజర్ ఝాన్సీ రాణి, సి ఎల్ డబ్ల్యు కే శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

28న మున్సిపల్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ సాధారణ సమావేశం ఈనెల 28 శుక్రవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

గ్రామదేవతను దర్శించుకున్న ఎంపీ

విశాలాంధ్ర-పోలాకి: గ్రామ ఉత్సవాలు పండగ సందర్భంగా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు గ్రామ ఆసిరితల్లిని దర్శించుకున్నారు. గురువారం పోలాకి మండలం కుసుమపోలవలస గ్రామంలో గ్రామ దేవత అమ్మవారి పండుగలో గ్రామస్తులతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మలిచర్ల కుటుంబాన్ని కిమిడి పరామర్శ

విశాలాంధ్ర-రణస్థలం : విజయనగరం జిల్లా తెలుగదేశం పార్టీ రాష్ట్ర బీసీ సాధికార కమిటీ సభ్యులు మలిచర్ల దుర్గారావు ఇటీవల స్వర్గస్తులైనారు. వారి కుటుంబాన్ని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున పరామర్శించారు. ఈయనతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

శ్రీ తాళ్లపాక అన్నమాచార్య 615వ జయంతి కరపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని లోల్లపుట్టుగ (శ్రీనివాస నగర్)గ్రామంలో శ్రీ తాళ్లపాక అన్నమాచార్య 615వ జయంతి ఉత్సవాలు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి భక్త సమాజం ఆధ్వర్యంలో మే నెల 6వ తేదీ నుండి నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ తాళ్లపాక అన్నమాచార్య 615 వ జయంతి ఉత్సవాలు సందర్భంగా ముద్రించిన కరపత్రికను శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి భక్త సమాజం సభ్యులు ఆవిష్కరించారు.

బోర్‌వెల్, రోడ్డుకు ప్రారంభోత్సవం



విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మేజర్ పంచాయతీలో గల సోమేశ్వర దేవాలయంలో నూతనంగా వేసిన బోర్‌వెల్ మరియు సంస్కారభారతి కాలేజీ పక్కన ఉన్న మసీదు ఆవరణలో రోడ్డును గురువారం ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, మేజర్ పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి, జెడ్పీటిసి తడక జోగారావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసుతో పాటు ఎంపీటీసీ నర్తు జోగారావు, వార్డు మెంబర్లు కింతలి భీమారావు, దొండపాటి శ్రీను, బుంగ సత్యం, శ్రీను, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహమ్మద్ ఫరూక్, మహమ్మద్ సైపుల్లా, ముస్లీం సోదరులు, అభిమానులు పాల్గొన్నారు.

గాలి కుంటువ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలి : పశువైద్యాధికారి అనిల్

విశాలాంధ్ర-మెళియాపుట్టి : పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలని మెలియాపుట్టి ఇన్చార్జ్ పశు వైద్యాధికారి అనిల్ కుమార్ అన్నారు. జాతీయ పశువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మెలియాపుట్టి మండలం పరిధిలోగల మొత్తం 21 రైతు భరోసా కేంద్రాలలో దుక్కి పశువులకు, ఆవులకు, గేదెలకు గాలి కుంటువ్యాధి టీకాలను వేస్తున్నట్లు పశువైద్యాధికారి తెలియజేశారు. టీకాల వేసే కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు మండలంలో గల వసుంధర రైతుభరోసా కేంద్ర పరిధిలోగల 107 పశువులకు గాలికొంటు వ్యాధి టీకాలను వేయడం జరిగిందని, టీకాలు వేయిస్తే పాలు దిగుబడి తగ్గిపోతుందన్నటువంటి అపోహలకు పాడిరైతులు పోకుండా టీకాలను వేయించవలసిందిగా పాడిరైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి అనిల్ కుమార్ తో పాటు సిబ్బంది గణపతి, చలపతి, వీరమ్మ, పాడిరైతులు తదితరులు ఉన్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్

- 8వ రోజు అన్నా క్యాంటీన్ కొనసాగింపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తితో ప్రారంభించిన అన్నా క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తోందని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొందు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొందు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ గురువారం ఎనిమిదో రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024లో అధికారం లోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్‌ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 430 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, ఖైరీ మాజీ సర్పంచ్ ఎందు చిన్నారావు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్ల నాగేంద్ర యాదవ్, పేట పద్మా, భాషా షరీఫ్, ఇంటి శంకర్, వారధి సూర్య నారాయణ, బొబ్బాది రమణ, రావుల గాంధీ,రెడ్డి ఉమ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర-గార: స్టేషన్ నిర్వహణకు సంబంధించిన ముఖ్యమైన రికార్డులను, కేసు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్లో సిబ్బంది, నమోదవుతున్న కేసులపై ఆరా తీశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, వారిపట్ల సానుభూతితో వ్యవహరించి, వారి సమస్యలు తెలుసుకోని పరిష్కర చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. కానిస్టేబుల్స్ దత్తత గ్రామాలను సందర్శించి, మహిళా పోలీసులతో సమన్వయం చేసుకుంటూ, గ్రామాల్లో నేరాల నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఇంటర్, 10వ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులకు పరీక్షల ఫలితాలపై ఒత్తిడికి గురికాకుండా ఉండాలని తెలిపే విధంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈ వార్షిక తనిఖీలో డిఎస్పీ ఎం. మహేంద్ర, సిఐ పి శ్రీనివాసరావు, ఎస్ ఐ మధుసుధనరావు ఉన్నారు.

రికవరీలు కడితేనే కాంట్రాక్ట్ రెన్యువల్

జిల్లా నిఘావిభాగం అధికారి లవరాజు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా మండలంలో 38 పంచాయితీల్లో జరిగిన పనులపై 14 విడతల సామాజిక తనిఖీలులో వచ్చిన రికవరీలను వెంటనే కట్టాలని లేకుంటే సంబంధిత సాంకేతిక, క్షేత్ర సహాయకుల కాంట్రాక్టు రెన్యువల్ నిలిపివేయ దం జరుగుతుందని జిల్లా నిఘా విభాగం అధికారి బి. లవరాజు అన్నారు. ఆయన గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో సాంకేతిక, క్షేత్ర సహాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గల 38 పంచాయతీల్లో ఇప్పటివరకు 14 రౌండ్ల నిర్వహించిన సామాజిక తనిఖీల్లో రికవరీలు వచ్చిన సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు వెంటనే కట్టాలని లేకుంటే వారి యొక్క కాంట్రాక్ట్ రెన్యువల్లు నిలిపివేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అలాగే ఇప్పటివరకు మండలంలో 38 పంచాయతీల్లో రికవరీకి సంబంధించి 15 లక్షల రూపాయలు బకాయి ఉందని, దీనిని వెంటనే రికవరీ చేయాలని ఆయన తెలిపారు. అలాగే వివిధ కారణాల వలన తొలగించబడిన సాంకేతిక మరియు క్షేత్ర సహాయకులకు స్థానిక ఎంపీడీవో ద్వారా నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో కె. నిర్మలను సూచించారు ఈ కార్యక్రమంలో ఏపిడి బి. మురళీకృష్ణ, జిల్లా సహాయ నిఘా విభాగం అధికారి సురేష్, ఏపీవో అరుణ్ కుమార్, క్లస్టర్ టిఏ.జి. హరిప్రసాద్ పలువురు సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

చేనేత వస్త్ర పరిశ్రమ అగ్ర తాంబూలంగా నిలుపుతాం : స్పీకర్

విశాలాంధ్ర-పొందూరు : దేశ వారసత్వ సంపద, వైభవానికి చేనేత వస్త్ర పరిశ్రమ అగ్రతాంబూలంగా నిలుస్తుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గురువారం పట్టణంలో గల జేవిఆర్ కళ్యాణ మండపంలో రెండు చేనేత క్లస్టర్ యూనిట్ లకు ప్రభుత్వం నుండి విడుదలైన ఆర్థిక సహాయం అందజేసే అవగాహన కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో పరిశ్రమల నుండి ఉత్పత్తి అవుతున్న వస్త్రాల మార్కెటింగ్ ను తట్టుకుని నిలబడటం సామాన్య విషయం కాదన్నారు. చేనేత వస్త్రాలకు ఆదరణ ఎప్పటికీ శాశ్వతంగా నిలిచి ఉంటుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పొందూరు ఖాదీ ఎంతో ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. ఇది ఆమదాలవలస నియోజకవర్గంలో ఉండటం గర్వించదగ్గ విషయం అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ మొదలుకొని అగ్రరాజ్యం అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ తో పాటు ఎంతో మంది విదేశీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రముఖ నేతలను, యువతను సైతం చేనేత ఖాదీ వస్త్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. భారతీయ వస్త్ర విఫణిలో చేనేత వస్త్ర పరిశ్రమకు అగ్రస్థానం ఉందన్నారు. ఏళ్ల తరబడి కుటీర పరిశ్రమగా మొదలై అందుబాటులో ఉన్న పరికరాలను వినియోగించుకుంటూ ఎన్నో కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిందన్నారు. కులవృత్తులకే కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చిన ఘనత చేనేత రంగంకు ఉందన్నారు. భారతీయ సంప్రదాయానికి నిలువుటద్దంలా నిలుస్తూ తన ఆస్తిత్వాన్ని నిలుపుకున్న ఘనత చేనేత రంగానికి దక్కిందన్నారు. దేశంలోని పలు మిల్లుల వస్త్రాల నుంచి పోటీని తట్టుకుంటూ తన మనుగడను సాగించటం గొప్ప విషయం అన్నారు. ఇక్కడ నేత కార్మికులు మగ్గంపై వస్త్రాల తయారీని, కుటీర పరిశ్రమ గా భావించటం గొప్ప విషయం అన్నారు. ఇంటిల్లి పాదీ వస్త్రాల తయారీ ప్రక్రియలను చేపడుతూ జీవనం సాగిస్తూ పొందూరు పట్టణానికి గుర్తింపు తీసుకువచ్చేలా కృషి చేయడం గొప్ప విషయం అన్నారు. చేనేత వస్త్ర అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం అందించేందుకు నడుంబిగించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మగ్గం కలిగిన నేత కార్మికులకు నేతన్న నేస్తం కింద రూ.24 వేలు ఇస్తుందన్నారు. కేవలం నేత కార్మికులకే ఇస్తున్న ఈ పథకాన్ని, వడుకు కార్మికులకు సైతం వర్తించేలా సీఎం దృష్టికి తీసుకువెళ్తానన్నారు అదేవిధంగా చేనేత కుటుంబాలకు 50 సంవత్సరాలకే పేన్షన్ అందిస్తున్నారన్నారు. కార్మికులకు ప్రభుత్వం తగినంత ప్రోత్సాహం అందించడం ద్వారా మరెందరో మరలా ఈ వృత్తిపై ఆకర్షితులయ్యే అవకాశం ఉందని, తద్వారా సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని స్పీకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.చేనేత కార్మికులకు అండగా నిలిచేలా, నియోజకవర్గంలో మినీ క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారన్నారు.మినీ క్లస్టర్ ప్రాజెక్టు వలన చేనేత కార్మికులకు చేనేత (వీవింగ్), డయింగ్ /డిజైనింగ్, ఐటి/మేనేజీరియల్ రంగాల్లో పూర్తి స్థాయిలో శిక్షణ లభించనుందన్నారు. శిక్షణా కాలంలో రోజుకు 300 రూపాయలు స్టైపెండ్ కూడా అందించనున్నారని తెలిపారు. "సమర్థ" పథకం క్రింద నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం జరుగనుందన్నారు. దీనివలన మగ్గాలు, ఆధునిక పరికరాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రానున్నాయన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వస్త్రాల వివరాలు, తదితర సమాచారం తెలుసుకునే వీలు ఉంటుందన్నారు..ఆధునిక డిజైన్లను ఆవిష్కరించేందుకు డిజైన్ డెవలప్మెంట్ అధికారిని నియామకం చేపడతానన్నారు. వీటన్నిటితో వేతనాలు పెరుగుదల వచ్చి ఆర్థికంగా,సామాజికంగా చేనేతకారులకు ఉపయోగపడనుందని తెలిపారు.రాష్ట్ర,జాతీయ స్థాయి ఎగ్జిబిషన్ లలో పాల్గొనే అవకాశాలు పెరుగుతూనే, సమగ్రమైన అభివృద్ధికి సహకారం అందే అవకాశాలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, మండల టౌన్ పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్,గాడు నాగరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి, వైస్ ఎంపీపీ లు వందన వెంకటరావు,కాకర్ల రాజారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బడాన సునీల్, స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మి,మండల సచివాలయం ల కోఆర్డినేటర్ బాడన కృష్ణ, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి ధనుంజయ్ రావు, సహాయ సంచాలకులు ధర్మారావు, అభివృద్ధి అధికారులు శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.